# ఆగని ఆనందం

## డాక్టర్ బి.జి.వి. నరసింహారావు

పెళ్ళాయి పదేళ్ళయినా శ్రీమతికి ప్రేమతో –

ఆమె మోజుపడి కోరిన కోరిక

వో వంటిపేట పలకల గొలుసు చేయించలేక పోయానే అన్న దిగులు –

తన తోటి ఉద్యోగి నూకబాబు పెళ్ళానికి మూడు పేటల పలకల గొలుసు చేయించేసరికి తన అసమర్థత గుర్తుకు రాగా –

నీతి నిజాయితీ బందంలో చిక్కుకున్న వారికి నీళ్ళు కూడా పుట్టవన్న సంగతి జీవితం నేర్పినా –

ఏమిటో – అంతరాత్మ అంతరాత్మంటూ ఆత్మవంచన చేసుకోలేక పోతున్నాడు మధ్యతరగతి మనిషి కొండలరావు

ఎంత వద్దనుకున్నా పదే పదే యింట్లోని పాతపడి పాడయిన ప్రతీ వస్తువు తన అసమర్థతను ఎత్తి చూపుతున్నట్లు నవ్వుతున్నాయి

తన బలహీనతను పసిగట్టిన పేను కూడా ఎంత స్పీడు పెట్టినా లక్ష్యపెట్టక నెమ్మదిగానే తిరుగుతుంది తనని అలక్ష్యం చేస్తూ

నీక్కూడా అలుసైపోయానా తిరుగు తిరుగు నీ పోజు ఎంత వరకులే – మరో నాలుగు రోజుల్లో ప్రావిడెంట్ ఫండ్ లోను రాకపోతే – కరెంటు బిల్లు కట్టకపోతే – కరెంటు వాళ్ళు ఫ్యూజు తీసికొని వెళ్ళిపోతే – అప్పుడు తెలుస్తుంది నీ సంగతి – అప్పటికి గాని నీ పొగరు పోదు అనుకొని – ఏం చెయ్యలేక కసిగా నవ్వుకున్నాడు కొండలరావు పేను వైపు చూస్తూ

ఇంతలో –

కాఫీ కప్పందిస్తూ ఏమండీ!

ఆ!

నూకబాబు కలర్ టీవి కొన్నాడటండీ చుట్టుప్రక్కల వారితో ఆ ఇల్లంతా కళకళ లాడిపోతుందండీ

అప్పనంగా వస్తే సరి టీవీ ఏం ఖర్మ టీవీ స్టేషన్నే యింట్లో పెడతాడు – కోపంగానే అన్నాడు

డబ్బు ఎలా వస్తేనేం? టీ వీ మీద ఎలా వచ్చిందో వ్రాసుంటుందేమిటి నెలకో కొత్త వస్తువు కొంటున్నాడు చాలదూ అతన్ని చూచన్నా నేర్చుకోవాలి – చాత కాకపోతే సరి అంటూ మూతి విరుచుకొంటూ విసురుగా లోపలకు పోయింది

నిజమే! తన కొచ్చిన జీతం నిజానికి మనిషిలా బ్రతకటానికి చాలదు తనకంటే తక్కువ జీతమున్న వాళ్ళు ఎంత మంది బ్రతకటం లేదు వారి కంటే మనం అదృష్టవంతులమేగా – ఇదే మాట శ్రీమతితో ప్రతీసారీను

ముందు తిండి తర్వాతే షోకులు – విలాస వస్తువులు –

వచ్చే జీతంతో రెండు పూటలా తినటానికే యిబ్బందిగా వుంటె షోకుల సంగతెలా చాలీ చాలని జీతంతో రోజు రోజుకీ పెరిగిపోతున్న బ్రతుకు బారంతో సతమత మవుతూ బారాన్ని మోయలేక మోస్తూ నెమ్మదిగా జీవితాన్ని నెట్టుకు వస్తున్నాడు కొండలరావు

ఈ సారి ఎలాగైనా ప్రావిడెంట్ ఫండ్ లోను రాగానే వంటి పేట పలకల గొలుసు చేయిస్తాను ఎన్ని యిబ్బందులు ఎదురైనా తప్పక చేయిస్తా జీవితంలో ఒక్కసారైనా బార్యను సంతోష పరచానన్న తృప్తి కలగాలి కనీసం ఈ తృప్తి అన్నా మిగిలిపోవాలి ఈ జీవితానికి

వంట్లో బాగోలేదా సార్! కుర్చీలో అలాగే నిద్ర పోతున్నారు యివిగో సార్ పి యఫ్ లోను పారాలు అనటంతో తను ఆఫీసులో ఉన్నా నన్న సంగతి అప్పటికి గుర్తుకు వచ్చి చుట్టూరా కలయజూ సాడు

ఆ! అహ! అంటూ పి యఫ్ పారాలను అందుకున్నాడు ఆ కాగితాలను అందుకొని పి యఫ్ లోను అందుకున్నంత సంతోషపడ్డాడు కొండలరావు ఎందుకంటే తను పని చేసే ఆ ఆఫీసులో ఎంత చిన్న పని ఎవరిదైనప్పటికి మామూలుగా జరగాలంటే నెలల పైబడే

ఇక లోను సేంక్షను అవాలంటే ఎన్ని రోజులు నెలలు పడుతుందో ఖచ్చితంగా చెప్పలేము ముడుపులతో కాగితాల వెనకాలే ఎగిరి పోకుండా 'బరువు తో నడుస్తూ నడిపిస్తుంటే చాలా తొందరగానే అవుతుంది పని

పని జరగాలంటె అంతరాత్మల ప్రబోధాలను విననట్లు నటించి లంచం అనే చెడ్డ మాటకు బరువు అనే ముద్దు పేరుతో పని చేయించుకోవాలి

మన సొమ్ము మనకే ఇవ్వడానికి యిన్ని నిబంధనలా? ఏమిటో ఈ రూల్స్ - ప్రభుత్వం ఉద్దేశం ఏమిటో గాని – ఈ విషయంలో అవినీతిని ప్రోత్సహించటమేలాగుంది ఎందుకంటే ఎ యప్ లోను కావాలంటే బార్య తొందరలో కోలుకోలేని వ్యాదితో బాద పడుతున్నట్లు మెడికల్ సర్టిఫికేటు లేకపోతే మరో చెప్పరాని కారణం లేకపోతే వో మంచి అబద్ధపు మాటల మూట డాక్టరు చేత కూడా అబద్ధపు సర్టిఫికేటు వ్రాయించటం పి యఫ్ లోన్లు తీసుకొనే వారిలో నూటికి 99 మంది యిలా దొంగ సర్టిఫికేట్లు జత చేసిన వారే అందరికీ తెలిసిన యీ రహస్యం – యింకా ఎందుకో యిటువంటి అర్థంలేని నిబంధనలు పరోక్షంగా ఉద్యోగులందరిలోను శీలతను పొగొట్టే యిటువంటి రూల్సుని సడలించవలసిన సమయమిది

మనం అబద్ధ మాడటం డాక్టరు చేత అబద్ధ మాడించటం యిదంతా – వో ఫార్స్

మనలను మనం మోసం చేసుకుంటున్నట్లే ఇలా వో చిన్న విషయంలో రాజీ పడిన తరువాత ఎటువంటి చెడు పనులను చెయ్యడానికి వెనుకాడం, బయపడం అనుబవం నేర్పిన పాఠమేగా చక్కగా అందంగా అబద్ధ మాడటం నేర్చుకుంటాం పి యఫ్ లోను పుణ్యమా అని

మనసు గొడవ పెడుతున్నా అయిష్టంగానే పి యఫ్ లోను విషయంలో లంచం యివ్వడానికి రాజీ పడక తప్పలేదు కొండలరావుకి – అవసరం అటువంటిది మరి

అన్ని అడ్డంకులను అదిగమించి తీరా డబ్బు చేతి కొచ్చే సమయంలో అర్జంటుగా డబ్బు అవసరమైంది సర్దమంటూ చెయ్యి చాపుతాడు పై ఆఫీసరు చెయ్యి చాపడమేమిటి అది అతని జన్మహక్కు – మనమేదో అతనికి బాకీ వున్నట్లు తనకు మామూల్లు ముట్ట చెప్పని ఉద్యోగుల నుంచి మరో రూపంలో లంచం లాగడానికి యిదో ఎత్తు

మధ్యకుటుంబీకులకు అందులోనూ కటిక మధ్య కుటుంబీకులకు పెళ్ళిళ్ళ సీజను వచ్చిందంటే ఆడపిల్ల పెళ్ళి చేసినంత హడావుడి పడవలసిందే పెళ్ళికానుకలు కొనడానికి

తప్పని సరి పెళ్ళిళ్ళకు హాజరు కాక తప్పదు – అదే కొండలరావు సమస్య – అందులోనూ తన పైఆఫీసరు ఏకైక కూతురి పెళ్ళి తప్పించుకోడానికి వీలులేనిది పది రోజుల జీతం తప్పని సరిగా యిష్టం లేకపోయినా కానుకగా సమర్పించుకోవలసినదీనూ కాళ్ళీడ్చుకుంటూ యింటికి వచ్చాడు ఏమిటో దెబ్బ మీద దెబ్బలా డబ్బు లేని సమయంలో యీ నిర్బంధపు పెళ్ళి అని విసుక్కుంటూ మంచంపై మేను వాల్చాడు

* * * *

టైము అవుతుందే అనుకుంటూ తొందరగా నడుస్తున్నాడు కొండలరావు బస్సుస్టాండు వైపు – వాచీ చూస్తూ –

బయలుదేరటానికి సిద్ధంగా వున్న బస్సు ఎక్కాడు ఆత్రుతతో పెళ్ళిళ్ళ సీజను కావటం వలన మరీ రద్దీగా వుంది బస్స్టాండు రాత్రి పెళ్ళిళ్ళయితే పెళ్ళి పందిరి నిండుగా కళకళ లాడుతూ రంగు రంగుల దీపాలతో అందంగా అలంకరించుకొన్న అతివల అందాలతో చూడ ముచ్చటగా వుంటుంది అదో వింత శోభతో కనుల పండుగగా కన్పిస్తుంది

బస్స్టాండు దగ్గరలోనే కళ్యాణ మండపం తను వెళ్ళేసరికి ఆఫీసరు గారు చాలా హడావుడిగా

అప్పటికే అందరికి పనులను పురమాయిస్తున్నారు

ఆడపిల్ల తండ్రేమో ఎంత డబ్బున్నా ఎంత ఆడంబరంగా పెళ్ళిని జరిపించే సోమత వున్నా పులి లాంటి ఆఫీసరు కూడా ఆడపిల్ల పెళ్ళి అనేసరికి పిల్లిలా కనిపించాడు పెళ్ళి రోజున ప్రతీ ఆడపిల్ల తండ్రి యిలాగే వుంటారేమో అని తనలో తానే నవ్వుకున్నాడు కొండలరావు – తనకు ఆడపిల్లలు లేనందుకు

మిత్రుల పలకరింపులతో అది ఆఫీసు రిక్రియేషన్ హాలులా అనిపించిందా సమయంలో తన కప్పగించిన పని మాత్రం అంత కష్టమైనది కాకపోయినా చీవాట్లు తినటానికి మంచిది కాఫీ ఫలహారాలు, భోజనాలు – అన్నీ పెండ్లివారి విడిదికి అందేలా చూడటం –

అలా అటూ యిటూ తిరగటంతోనే అన్ని కార్యక్రమాలు రెప్పపాటులో సవ్యంగానే జరిగిపోయాయి కళ్యాణ వేదిక దేదీప్యమానంగా రంగు రంగుల కాంతులతో వెలిగి పోతుంది ఎంత డబ్బు ఖర్చయితే మాత్రమేం? పెళ్ళి పందిరి శోభ వర్ణనాతీతం ఒకవైపు సినిమా రికార్డులు మరో వైపు వీడియో సినిమా, ఇంకో వైపు లలిత సంగీతం ఎవరి అభిరుచుల కనుగుణంగా వారు ఆనందిస్తున్నారు

ఇవేవీ పట్టనట్లు దూరంగా చిన్న పిల్లలు దొంగాట ఆడుకొంటున్నారు నేరేడు చెట్టు క్రింద కూర్చొని ఎదురుగా ఆటలాడుకుంటున్న పిల్లలను తదేకంగా చూస్తూ కూర్చున్నాడు కొండలరావు

ఇంతలో చూస్తుండగానే పది సంవత్సరాల పాప గెంతుతూ పరిగెత్తటంతో మెడలోని గొలుసు జారి క్రింద పడింది ఆట సందడిలో ఆ ఆనందంలో, ఆ గెంతులాటలో ఆ పాప గొలుసు పడటం గమనించనే లేదు – పరుగెత్తుకుంటూ ముందుకుపోయింది

దూరం నుంచి చూస్తున్న కొండలరావు గొలుసు పడటం చూచి నెమ్మదిగా లేచి గొలుసు పడిన దగ్గరకు వచ్చి ఎవరైనా తనను గమనిస్తున్నారేమోనని అటూ యిటూ చూసి జేబు రుమాలును కావాలని గొలుసుపై జార విడిచాడు రుమాలు తీస్తున్నట్లు తీస్తూ దానితో పాటు గొలుసును కూడా తీసి జేబులో వేసుకున్నాడు

ప్రశాంతంగా నిర్మలంగా వున్న కొండలరావు మనసులో అకస్మాత్తుగా ఏదో కలవరం ప్రారంభమైంది

చేతులు వణుకుతున్నాయి

పెదాలు కొట్టుకొంటూ కదులుతున్నాయి

చెమటతో ముఖమంతా తడిచిపోయింది

జేబులో పాములూ, తేళ్ళూ కదులుతున్నట్లనిపించింది భయంతో కూడిన తొట్రుపాటు –

ఏమిటిది? తనెందు కిలా అయిపోతున్నాడు

ఏం జరగనున్నదో నన్న ఆతృతతో నరాలన్ని బిగుసుకు పోతున్నాయి

తనేం తప్పు చేయలేదే – తనకు దొరికింది – కావాలని దొంగతనం చేయలేదే – తనకు దొరికింది – తీసుకొన్నాడు – ఇలా విచిత్ర అనుభూతులకు లోనవుతున్నాడు

నడవడానికి శక్తి చాలనట్లు కాళ్ళీడ్చుకుంటూ చెట్టు దగ్గర కొచ్చాడు

గొలుసు పోగొట్టుకున్న అమ్మాయికి ఆట ధ్యాసే తప్ప జరిగిన సంగతి తెలియదు

పాపం – పసిపిల్ల అనుకొన్నాడు

ఇదుగో అమ్మాయి అని గట్టిగా పిలవబోయాడు – నోరు పెగలలేదు

తన లేమితనం – స్వార్థం ఒక్కసారి పైకుబికి అంతరాత్మ నోరు నొక్కేశాయి

ఎంత కష్టపడి ఈ గొలుసు చేయించుకున్నారో –

నిజమే – నాకు మాత్రం పెళ్ళయిన దగ్గర నుంచి వో పలకల గొలుసు చేయించాలనే ఉన్న తనేం చెయ్యగలిగాడు – ఇన్నాళ్ళకు ఆ కోరిక యీ విధంగా నెరవేరుతుంది

ఇదీ దైవసంకల్పమే కావచ్చు

ఏదో విధంగా తన చర్యను సమర్థించుకోవాలనుకుంటున్నాడు

గంట సేపు యిలా పిచ్చి పిచ్చి ఆలోచనలతో మనసు పూర్తిగా పాడయింది

కెవ్వుమన్న కేకకు అటు వైపు తిరిగి చూశాడు ఇందాక గొలుసు పోగొట్టుకున్న పాపను ఎవరో – తల్లి కావచ్చు వీపుపైవో దెబ్బ వేసింది మరో ఇద్దరు ఏదో పోయినట్లు అటూ యిటూ వెతుకుతున్నారు

ఎంత డబ్బుంటే మాత్రం చిన్న పిల్లకు అంత ఖరీదైన వస్తువులను వేయటమా – మంచి పనే జరిగింది – సంతోషించాడు కొండలరావు

అంతరాత్మ అంగీకరించలేదు అతని పనికి చేసిన తప్పుని ఎత్తి చూపుతుంది

అవసరం అతనిని ఆకర్షిస్తుంది

అవసరమే చివరకు నెగ్గిందీ ఘర్షణలో



అలా చెట్టుకి జారగిలే విశ్రాంతి తీసుకుంటున్న కొండలరావు ఏమిటోయ్ కొండలరావు అన్న పిలుపుతో లేచి నిలబడ్డాడు

ఎంతసేపు అలా కూర్చున్నాడో – టైము ఏం తెలియలేదు జేబుపై చెయ్యి వేసి చూచుకొన్నాడు వస్తువు అలాగే ఉంది

ఏమిటోయ్ యిప్పుడే బయలుదేరుతావా? ఇంకా ఉంటావా?

అబ్బే! ఆ! అదేం! అహ!

ఎమిటోయ్ యీ తొట్రుపాటు, నిద్ర యింకా వదలలేదా ఏంటి

అన్నట్టు పి యఫ్ లోను సేంక్షన్ అయింది యింటికి వెళ్ళేటప్పుడు ఆఫీసుకు వెళ్ళి తీసుకో, రేపయితే రెక్కలు రావచ్చు

నిజమే – ఎంత తొందరలో డబ్బు తీసుకుంటే అంత మంచిది లేకపోతే అసలే పెళ్ళి చేస్తున్నాడా అప్పుడిగినా అడగవచ్చు అంటూ వెంటనే బయలుదేరాడు బస్స్టాండు వైపు

మనసులో ఏదో అనిర్వచనీయమయిన కల్లోలం ప్రారంభమై – ఫెనుతుఫానులా ఎప్పుడు గుండెను చీల్చి బయటపడుతుందో తెలియటంలేదు

తను నడుస్తున్నాడే గాని మెదడు మొద్దుబారిపోయి ఎక్కడకు వెళుతున్నాడో తెలియని అస్తవ్యస్త స్థితిలో ఉన్నాడు కొండలరావు

చెయ్యి మాత్రం గొలుసు ఉన్న జేబుపైనే ఉంది ఎంత చేతిని పైకి తీసి మామూలుగా ధైర్యంగా నడుద్దామన్నా నడవలేకపోతున్నాడు

బస్ ప్రయాణం చేసినట్లే అనిపించటంలేదు అతని మనసు ఏవేవో ఆలోచనలతో ఊగిసలాడుతుంది మరో గంటలో పి యఫ్ లోను తీసుకోబోతున్నాడు అంత డబ్బును ఏం చెయ్యాలి?

గొలుసు కొనడానికే తన ప్లానంతా

ఇప్పుడా అవసరంలేదు

ఎందుకంటే గొలుసు కొనకుండానే దొరికింది

అదృష్టమే, నిజంగా తన అదృష్టమే మరి

పెళ్ళికి బయలుదేరుతున్నప్పుడే అనుకొన్నాడు

# ఆగని ఆనందం

ఏమిటీ ఎడమ కన్ను కొట్టుకుంటోంది ఏం అపశకునం జరుగుతుందో నని

కాని శుభసూచకమిది –

ఏమిటో పెద్దలు లేనిపోని ఆచారాలను మనమీద రుద్ది అడుగడుగునా స్వతంత్రంగా ఆలోచించే జ్ఞానం లేకుండా మనలను నిర్వీర్యపరుస్తున్నారు అనుకుంటూనే ఆఫీసులో అడుగుపెట్టాడు

ఆఫీసు సెలవు రోజులా వెలవెలా పోతుంది కేషియర్ మరో యిద్దరు తప్ప అందరూ ఆఫీసరుగారి కుమార్తె పెళ్ళిలో నే వున్నారు

సంతకం పెట్టి డబ్బు తీసుకున్నాడు ఎంత డబ్బో అంత డబ్బుని యిటీవల కాలంలో తను చూడలేదు

ఆ బరువు' ఈ 'బరువంటూ' కొంత తగ్గించగా మిగిలిన డబ్బది

తన సంతోషానికి అవధులు లేవు

గొలుసు కొనడానికి ఖర్చు పెట్టవలసిన డబ్బు – ఇప్పుడు ఏం చెయ్యాలో అర్థంకాని పరిస్థితిని సృష్టించింది

డబ్బుంటే సరి అన్ని అవసరాలు వాటంతటవే పుడతాయి


సంతోషంతో అడుగులో అడుగు వేసుకొంటూ తనకు బాగా పరిచయమున్న షరాబు దగ్గరకు బయలుదేరాడు గొలుసు బరువు తనకు తెలియాలి ఎన్ని తులాల వస్తువు అని అడిగితే తను గాబరాపడకూడదు అందుకే ఎన్ని తులాల బరువుందో తెలియాలి తెలియటం మంచిది

షరాబు గొలుసుని అటూ యిటూ తిప్పి, తన ముఖం వైపు ఎగాదిగా చూచాడు

ఆ చూపుకి అర్థం తెలియలేదు తనకి – కొంపదీసి దొంగతనం చేశాననుకుంటున్నాడేమో–

లేక తనేమిటి యింత ఖరీదైన గొలుసును కొనడమేమిటనుకొంటున్నాడేమో –

తమాయించుకొని ఎన్ని తులాలుంటుందీ గొలుసు –




ఇది రోల్డుగోల్డు గొలుసయ్యా – వో ఏభయి రూపాయిలుంటుంది కొత్తదైతే

తన కళ్లను తనే నమ్మలేకపోతున్నాడు

ఆ అమ్మాయి తల్లిదండ్రులు లక్షాధికారులు – యిది రోల్డుగోల్డు గొలుసెలా అవుతుందీ!

ఈసారి తన మనసును కూడా నమ్మలేకపోతున్నాడు

అన్యాయం – అన్యాయమని అరవాలనుకొన్నాడు

ఈ గొలుసు కొరకు తనుపడ్డ శ్రమ మానసిక ఘర్షణ ఎంతో –

బాగానే వుంది యిప్పుడీ గొలుసుని వదిలించుకోవటం ఎలా? లేకపోతే ఈ గొలుసు నా దగ్గరున్నదని ఎలాగైనా తెలిస్తే-ఆఫీసులో అందరికి తెలుసు – పెళ్ళిలో గొలుసు పోయిందని – నన్ను అనుమానించరూ – అమ్మో యింకేమైనా వుందా? ఎట్లాగైనా ఇంటికి వెళ్ళే లోపున దీని పీడ వదిలించుకోవాలి

అప్పటికే చీకటి పడుతుంది మున్సిపాలిటీ ట్యూబ్లైట్లు వెలిగాయి చీకటిని పారద్రోలుతూ, చీకటి బజారుకు స్వాగతం పలుకుతూ అప్పుడేం తొందరా అన్నట్టు కొన్ని లైట్లు శబ్దం చేస్తూ ఆరుతూ వెలుగుతూన్నాయి నడుస్తున్నాడు గాని ఎన్నో ఆలోచనలు నేటి సమాజంలో మనిషి వ్యక్తిత్వం కన్నా బాహ్యపు అలంకరణకే విలువెక్కువ ధనవంతుడు రోల్డుగోల్డు వస్తువులు వేసుకున్నా అది మెరిసిపోతూ బంగారాన్ని తలదన్నినట్టు కనిపిస్తుంది అదే తనలాంటి నిరుపేద బంగారపు వస్తువును వేసుకున్నా వంటిమీద కాంతిహీనమై రోల్డు గోల్డులా కనిపిస్తుంది

పెళ్లయిన కొత్తలో మోజుపడి తను కూడబెట్టుకున్న డబ్బుతో శ్రీమతికి దుద్దులు చేయిస్తే – బయటకురాగానే అడిగింది ప్రక్కింటి మీనాక్షి–

ఏం! పిల్లా రోల్డు గోల్డు దుద్దులా బాగున్నాయి సుమా! నీ ముఖానికి చక్కగా అమిరాయి

మనసు చివుక్కుమంది శ్రీమతికి ఆ! ఆ! అంటూ అదోలా నవ్వి మాట్లాడకుండా యింట్లోకి వెళ్ళిపోయింది

తన భర్త కష్టపడి బంగారం దుద్దులు చేయిస్తే అవి రోల్డు గోల్డులా కనిపించాయా – కోపం వచ్చినా తమాయించుకుంది శ్రీమతి అప్పుడు చిన్నపిల్ల కావటం చేత

ఆ రోజు సాయంత్రం ఎదురింటి అనంతమ్మగారు వచ్చి పలకరిస్తూ, కళ్లద్దాలను సరిచేసుకుంటూ ఏమిటోనే తల్లీ ఈ రోజుల్లో బంగారాన్ని, రోల్డు గోల్డుని పోల్చుకోలేకపోతున్నాం –

ఇంతకీ యివి రోల్డ్ గోల్డా? బంగారమా?

'మీకెలా అనిపిస్తుంది' మూతి బిగించే అడిగింది శ్రీమతి కోపంతో

ఆ! ఆ! బంగారంలాగే ఉన్నాయి బంగారాన్ని ఆమాత్రం పోల్చుకోలేనా, మా పుట్టింటి వాళ్ళు

బంగారంలో మునిగితేలిన వాళ్ళాగా-

నీకు చక్కగా అమిరాయి తల్లీ దుద్దులు - అన్నట్టు వో గ్లాసెడు పంచదార ఇవ్వమ్మా రేపు యిచ్చేస్తాను

నిజానికి నీ శరీరానికి బంగారమే ఉండక్కరలేదమ్మా ఎటువంటిది పెట్టుకున్నా అందంగా ఉంటాయి

ఇదిగోనండీ పంచదార

అందుకొని వెళ్ళిపోయింది

తనకు తెలిసిన వాళ్ళంతా యించుమించు అందరూ రోల్డుగోల్డు అన్నవాళ్ళే

ఈ మాటలకు తనకే అనుమానమొచ్చింది నిజంగా బంగారానివా, రోల్డుగోల్డువా - భర్తను నిలదీసి అడగాలనుకుంది

మనసులో ఉంచుకోలేక ఆ రాత్రి అడిగేసింది కూడా

చూడు శ్రీమతి మనలాంటివాళ్ళు నిజంగా బంగారం వస్తువులు పెట్టుకున్నా అందరికీ అనుమానమే అదే డబ్బున్న వాళ్ళు రోల్డుగోల్డు వస్తువులు వేసుకున్నా బంగారంలా అనిపిస్తుంది వీళ్ళకి

అదేమిటో బంగారం కూడా మనలాంటి వారి వంటిమీద కాంతిహీనమై పేలవంగా కనిపిస్తుంది

నిజంగా యిది బంగారమే నా మాట నమ్ము -

చ ఛ అది కాదండీ - మీ మాట నమ్మలేక కాదు - చూచినవాళ్ళంతా ఏక కంఠంతో రోల్డు గోల్డు దుద్దులా అంటూంటే మనసులో దాచుకోలేక అడిగేసాను నన్ను క్షమించండి

ఆనాటి సంఘటన యిప్పుడు జ్ఞాపకమొచ్చింది కొండలరావుకి అంతవరకు ప్రాణప్రదంగా చూచుకొంటున్న గొలుసుని యిప్పుడెలా వదిలించుకోవాలో తెలియటం లేదు

చుట్టూ జనం ఎవరి మట్టుకు వారు బయట ప్రపంచంతో సంబంధం లేనట్టు ఎంతో బిజీగా ఉన్నట్టు పోతున్నారు ఇల్లు దగ్గరయ్యేకొలది గుండెలో భారం అధికమవుతుంది సందు చివరకొచ్చేసరికి ఆరుతూ వెలుగుతూన్న ట్యూబులైటు అలసిపోయి నట్టు ఆరిపోయింది

చీకటిలో నడుస్తూ వెనక్కి చూచాడు ఎవరో ఇద్దరు తనను వెంటాడు తున్నట్టున్నారు జేబులో చాలా డబ్బుంది నెమ్మదిగా నడుస్తూ సందు చివరనున్న నూతి దగ్గరగా వెళ్ళి చుట్టూరా చూచి జేబులోని గొలుసున్న మూటను నూతిలో పారవేశాడు

అంతే వెనక్కి చూడకుండా తొందరగా పరుగు పెడుతున్నట్టు నడుస్తూ ఆయాసంతో రొప్పుతూ ఇంట్లో అడుగుపెట్టి అమ్మయ్య, పీడ వదిలింది అని నిట్టూర్చాడు కొండలరావు అప్పుడర్థమయింది దొంగ వస్తువు దగ్గరుంటే దానిని వదిలించుకోడానికి మనిషి పడే యమయాతన

ఇంట్లో అడుగుపెట్టి పి యఫ్ డబ్బున్న పేకెట్‌ని పైకి తీసాడు

ఆశ్చర్యం - అందులో తనకు దొరికిన రోల్డు గోల్డు గొలుసు మెరుస్తూ తనని వెక్కిరిస్తున్నట్టుంది అంతే! అమ్మో! కొంప మునిగింది తొందరలో ఆ చీకటిలో కంగారుతో డబ్బున్న పేకెట్‌ని నూతిలో పారవేశానా -

నో! నో! అలా జరగడానికి వీల్లేదు అంటూ బోరున తల బాదుకుంటున్నాడు పి యఫ్ లోను డబ్బు-

- నా డబ్బు - నా డబ్బు - అంటూ పెద్దగా కేకలు పెడుతూ ఏడుస్తున్నాడు

నిద్రలోనున్న శ్రీమతి వెంటనే లేచి ఏమిటండీ? ఏమిటండీ! అంటూ మంచంమీద నిద్రలో కేకలు పెడుతున్న భర్తని తట్టి లేపింది. చెమటతో పూర్తిగా తడిసిపోయి ఉన్నాడు కొండలరావు.

ఏమిటీ! - ఏమయింది - నా డబ్బేది అంటూ జేబులు తడుముకున్నాడు - డబ్బు పోయిందా-


ఏమిటండీ ఈ కలవరింతలు డబ్బేమిటి పోవడమేమిటి - ఏం డబ్బు - అర్థం కావడంలేదు

అంటే నా పి యఫ్ లోను డబ్బు పోలేదా నేను పెళ్ళి నుంచి రావటంలేదా?

బాగుంది మీ వరస, మతి పోయినట్టుందే మీకు రేపుగా పి యఫ్ లోను యిస్తారు రేపే కదండీ మీరు పెళ్ళికి వెళ్ళవలసింది గొప్ప మనిషే. కేకలతో హడలెక్కించారు

పడుకోండి - పడుకోండి - రాత్రి రెండయింది - అంటూ భర్తపైదుప్పటిని కప్పింది శ్రీమతి. □

# ఇ వేమన పద్యాలు




పేతువందు మునుగ క్షితిగాకి తెలుపౌనె
కాశికేగ గద్ద గరుడు డగునె
బదరి కరుగ ముసలి బాలుండు కెడయా
విశ్వదాభిరామ వినుర వేమ.